
వికారాబాద్: కేక్ కట్ చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్


తాండూరు: రాజీన్ కాలనీ నజరేతు చర్చిలో మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

తాండూరు: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి

పరిగి: మెథడిస్ట్ చర్చిలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

వికారాబాద్ మెథడిస్ట్ చర్చిలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్

పరిగి : రాఘవాపూర్ చర్చిలో మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

తాండూరు పట్టణం మెథడిస్ట్ చర్చిలో బీఆర్ఎస్ నాయకుడు శుభప్రద్ పటేల్

తాండూరు: మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాతృమూర్తి ప్రమోదిని

ఘనంగా క్రిస్మస్..

- పాల్గొన్న స్పీకర్, మండలి చీఫ్‌విప్, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు
- చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ప్రజాప్రతినిధులు
- మానవాళికి ఏసుక్రీస్తు సందేశాలు చిరస్మరణీయం

మర్పల్లి: శాంతాక్లాజ్ వేషధారణలో చిన్నారుల ర్యాలీ

తాండూరు, డిసెంబర్ 25: వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తాండూరు రాజీన్ కాలనీ నజరేతు చర్చి, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి కోట్‌పల్లి, పెద్దేముల్ మండల కేంద్రాల్లో, తాండూరు, అంతారం గ్రామాల్లో, తాండూరు పట్టణం మెథడిస్ట్ చర్చి, యాలాల మండలం బెన్నూరు గ్రామ చర్చిలలో, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు శుభప్రద్ పటేల్, తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాతృమూర్తి ప్రమోదిని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం సర్వ మతాల సమ్మేళనమన్నారు. కరుణ, ప్రేమ, దాతృత్వం, త్యాగం ఇవన్నీ జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలన్నారు.

పరిగి: పరిగిలోని మెథడిస్ట్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, రాఘవాపూర్ చర్చిలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం క్రిస్టియన్లకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, భాస్కర్, హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్: వికారాబాద్‌లో మెథడిస్ట్ చర్చిలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆనంద్, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ వేడుకల్లో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, అనిల్, కౌన్సిలర్లు గోపాల్, రమేశ్‌గౌడ్, రామస్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్, ఆనంద్ పాల్గొన్నారు

ముగిసిన విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు

నవాబుపేట, డిసెంబర్ 25: మండలంలోని నారెగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన మైసమ్మ, ఈదమ్మ ఆలయాల్లో విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు ఐదు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. చివరి రోజైన బుధవారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యుడు కాలె యాదయ్య, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి పామెన భీమ్‌భరత్, మండలానికి చెందిన వివిధ శాఖ అధికారులు హాజరయ్యారు. బోనాల ఉత్సవాల ముగింపులో జోగిని శ్యామల బోనం అందరినీ ఆకట్టుకుంది. జోగిని శ్యామల నారెగూడ గ్రామస్తుల భవిష్యవాణిని వినిపించగా ఆమెకు సంప్రదాయబద్ధంగా మర్యాదలు చేసి ఉత్సవ ముగింపు కార్యక్రమం విజయవంతం అయిందని గ్రామ పెద్దలు సంతోషాన్ని వ్యక్తం జేశారు. ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో మాజీ సర్పంచులు పర్మయ్య, తిరుపతిరెడ్డి, రఘునందన్‌రెడ్డి, శివరాజ్, శ్రీనివాస్, దేవేందర్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిగి, డిసెంబర్ 25 : తెలంగాణ రాష్ట్ర తొలి ఉద్యమ నాయకురాలు, ఎస్సీ వర్గీకరణ వ్యవస్థాపక సిద్ధాంతకర్త, మాజీ డిప్యూటీ స్పీకర్ సదా లక్ష్మమ్మ 96వ జయంతి సందర్భంగా బుధవారం పరిగిలో ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ వర్గీకరణ జరగాలన్నది ఆమె ఆశయమన్నారు. ఎస్సీ ఉప కులాలకు సమాన న్యాయం, సమాన అవకాశాలు రావాలని కోరుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రామన్న మాదిగ, పెంటయ్యగుప్తా, రత్నం, రామకృష్ణ, వినోద్, వెంకటయ్య, నరేందర్, భీమయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

బైక్ ఢీకొని మహిళ మృతి

కాచిగూడ, డిసెంబర్ 25: ద్విచక్రవాహనం ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. ఈ సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ వివరాల ప్రకారం.. ఏపీ, సత్యసాయి జిల్లాకు చెందిన బాలెనాయక్ భార్య సాలెబాయి(48) భిక్షాటన చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నది. బుధవారం బర్కత్‌పుర రాఘవేంద్ర టిఫిన్స్ సమీపంలో రోడ్డు దాటుతుండగా అదే సమయంలో వేగంగా వచ్చిన బైక్(టీఎస్ 08 జెడ్ 0586) ఆమెను ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న పోలీసులు ఆమెను ఉస్మానియా దవాఖానకు తరలించగా...చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి..

కాచిగూడ, డిసెంబర్ 25: పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి(55) బుధవారం ఉందానగర్–జూకల్ రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీకొన్నది. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతిడి ఒంటిపై నీలి రంగు చొక్కా, బుడిద రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.6 ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే ఫోన్: 8712658584లో సంప్రదించాలని కోరారు.

ఆలస్యంగా వస్తుందంటూ యువతిపై అసత్య ప్రచారం

వ్యక్తిపై కేసు నమోదు

బంజారాహిల్స్, డిసెంబర్ 25: ఇంటికి ఆలస్యంగా వస్తోందంటూ పక్కింట్లో నివాసం ఉంటున్న యువతికి సంబంధించిన వీడియోలను వాట్సప్ గ్రూపులో షేర్ చేయడంతో పాటు అభ్యంతరకరంగా మాట్లాడుతున్న వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఎస్‌బీహెచ్ కాలనీలోని ఉదయ్ కిరణ్ అపార్ట్‌మెంట్స్‌లో నివాసం ఉంటున్న యువతి(21) ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ చదువుతోంది. కాగా.. అదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న బాలకృష్ణ అనే వ్యక్తి.. ఆ యువతి ఇంటికి ఆలస్యంగా వచ్చినప్పటివి రెండు నీసీ పుటేజీలు తీసి వాట్సప్ గ్రూపులో పెట్టాడు. అలాగే.. తప్పుడు కామెంట్స్ కూడా పెట్టాడు. రెండేళ్లుగా అపార్ట్‌మెంట్‌లో పలువురు మహిళల గురించి ఇదే రీతిలో తప్పుడు కామెంట్స్ పెట్టడంతో పాటు వారి క్యారెక్టర్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నాడని, తమ అనుమతి లేకుండా వీడియోలు తీసుకుని, వాటిని వాట్సప్ గ్రూపులో షేర్ చేయడం ద్వారా ప్రైవసీకి భంగం కలిగించడంతో పాటు ఇబ్బందికి గురి చేస్తున్నాడంటూ బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

'విరాట్' నవల నన్ను ప్రభావితం చేసింది..

చిక్కడపల్లి, డిసెంబర్25: బుక్ ఫెయిర్ వేదికగా జరుగుతున్న పుస్తక స్ఫూర్తి కార్యక్రమంలో ఎమ్మెల్సీ, వాగ్గేయకారుడు గోరటి వెంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పదో తరగతి దాకా పెద్దగా పుస్తకాలు చదవలేదని, 'విరాట్' నవల తనని బాగా ప్రభావితం చేసిందన్నారు. ఆ పుస్తకం చదివితే ఎంతో మంది రచయితలు గుర్తుకు వస్తారని తెలిపారు.

ఏపీ నుంచి గంజాయి రవాణా..

మహిళ తో సహా ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

14 కిలోలు స్వాధీనం

సిటీబ్యూరో, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ): ఏపీ నుంచి నగరానికి గంజాయి రవాణా చేస్తున్న ముఠా గుట్టును ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో ఒక మహిళతో పాటు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.4.01లక్షల విలువ చేసే 14కిలోల గంజాయి, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఎల్బీనగర్ ఎస్ఓటీ డీసీపీ మురళీధర్ కథనం ప్రకారం.. ఏపీలోని అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం ప్రాంతానికి చెందిన చెల్లూరి నాగ వెంకట కృష్ణవేణి అలియాస్ దేవి, అదే ప్రాంతానికి చెందిన అడ్డూరి ప్రసాద్, కిమిడి ప్రశాంత్‌లు స్థానికంగా గంజాయిని కిలో రూ.5000చొప్పున కొనుగోలు చేసి నగరానికి తరలించి ఇక్కడ రూ.కిలో 12000చొప్పున విక్రయిస్తున్నారు. వీరికి విశాఖపట్నం ప్రాంతానికి చెందిన ముతెం ప్రసాద్ గంజాయి సరఫరా చేస్తాడు. ఇదిలా ఉండగా.. మహారాష్ట్రకు చెందిన త్రిభువన్ గోపాల్ అనే వ్యక్తి సూచన మేరకు ఈనెల 24న కృష్ణవేణి, అడ్డూరి ప్రసాద్, ప్రశాంత్‌లు కలిసి అడ్డూరి ప్రసాద్ వద్ద 14కిలోల గంజాయి కొనుగోలు చేసి, నగరానికి తీసుకురావడానికి నర్సీపట్నంలో బస్సు

ఎక్కారు. ఎవరికీ అనుమానం రాకుండా గంజాయిని లగేజ్ బ్యాగ్‌లో పెట్టారు. అయితే మధ్యలో పోలీసుల తనిఖీలు ఉంటాయేమో అనే భయంతో చౌటుప్పల్ వద్దకు రాగానే బస్సుదిగి గోపాల్ సూచన కోసం నిరీక్షిస్తున్నారు. అప్పటికే సమాచారం అందుకున్న ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.4.01 లక్షల విలువ చేసే 14కిలోల గంజాయి, 3సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును చౌటుప్పల్ పోలీసులకు అప్పగించారు.

ట్రీట్‌మెంట్ డబ్బులు అడిగినందుకు నడిరోడ్డుపై రేప్ చేయిస్తా..

స్కిన్ కేర్ క్లినిక్‌లో మహిళ వీరంగం

వైద్యురాలితో పాటు సిబ్బందిపై దాడి.. అద్దాలు ధ్వంసం

బంజారాహిల్స్, డిసెంబర్ 25: తన కుమార్తె అందంగా కనిపించాలని గత కొంతకాలంగా బ్యూటీ క్లినిక్‌లో ట్రీట్‌మెంట్ ఇప్పిస్తున్న మహిళ.. ట్రీట్‌మెంట్ డబ్బులు అడిగే సరికి క్లినిక్‌లో పనిచేస్తున్న సిబ్బందిపై విచక్షణారహితంగా దాడి చేయడంతో పాటు రేప్ చేయిస్తానంటూ బెదిరింపులకు దిగింది. ఈ ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 1లోని సీవీఆర్ చానల్ పక్కన వీవీసీ పార్క్ కాంప్లెక్స్‌లో ఉన్న డా. జమునా పాయ్ స్కిన్ ల్యాబ్‌లో కొంత కాలంగా తన్వీర్ తబస్సుమ్ అనే యువతి అందంగా కనిపించేందుకు పీల్ ట్రీట్‌మెంట్ తీసుకుంటోంది. జనవరిలో తన కుమార్తెకు పెళ్లి కుదిరిందని ఆమె తల్లి పర్వీన్ బేగం వచ్చి ఫీజు గురించి మాట్లాడింది. మొత్తం ప్యాకేజ్ రూ.2.19 లక్షలు అవుతుందని, ట్రీట్‌మెంట్ చేసే విధానాన్ని వివరించగా అందుకు ఆమె అంగీకరించారు. అడ్వాన్స్‌గా రూ.1లక్ష చెల్లించి.. ట్రీట్‌మెంట్ ముగిసేలోగా మిగిలిన డబ్బు చెల్లిస్తానని చెప్పింది. దీంతో ట్రీట్‌మెంట్ కొనసాగుతోంది. ఈ క్రమంలో ఈ నెల 23న సాయంత్రం తన్వీర్ తబస్సుమ్ వచ్చి ట్రీట్‌మెంట్ చేయించుకుంది. ఒకటి రెండు సెషన్స్ పూర్తయితే ట్రీట్‌మెంట్ పూర్తవుతుందని మిగిలిన డబ్బులు ఇవ్వాలని చెప్పడంతో తాను డబ్బులు తీసుకువస్తానంటూ తల్లి పర్వీన్ బేగం బయటకు వెళ్లింది. సుమారు రెండు గంటలు గడిచినా ఆమె తిరిగి రాకపోవడంతో క్లినిక్ సిబ్బంది అమెకు ఫోన్లు చేశారు. సుమారు 10 నుంచి 15 సార్లు కాల్ చేసినా స్పందించలేదు. కాగా, రెండు గంటల తర్వాత క్లినిక్‌కు వచ్చిన పర్వీన్‌బేగం అత్యంత జుగుప్సాకరమైన బాషను ఉపయోగిస్తూ మహిళా వైద్యులను, సిబ్బందిని బూతులు తిట్టడం ప్రారంభించింది. నా గురించి తెలియదు మీకు.. ఇప్పుడే కాల్ చేసి మగవాళ్లను పిలిపించి నడిరోడ్డుపై రేప్ చేయిస్తా.. అంటూ వీరంగం వేయడంతోపాటు అడ్డుకునేందుకు యత్నించిన సిబ్బందిపై దాడి చేసింది. అంతటితో ఆగకుండా టేబుల్ గ్లాస్‌ను పగలగొట్టింది. అద్దాన్ని చేతిలో ఆయుధంలా పట్టుకుని చంపేస్తానంటూ బెదిరించడంతో పాటు అడ్డుకునేందుకు వచ్చిన క్లినిక్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న చెన్నయికి చెందిన వైద్యురాలిపై దాడిచేసి మూడో ఫ్లోర్ నుంచి కిందకు తోసేస్తానంటూ లాగింది. దీంతో క్లినిక్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బంది, వైద్యులు పరుగులు తీశారు. సుమారు ఆరగంట పాటు క్లినిక్‌లో వీరంగం సృష్టించిన పర్వీన్‌బేగం, ఆమె కుమార్తె తబస్సుమ్‌తో కలిసి వెళ్లిపోయారు. ఈ ఘటనతో షాక్‌కు గురయిన క్లినిక్ ఇన్‌చార్జి మంగళవారం రాత్రి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, నిందితురాలు పర్వీన్‌బేగం మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రావు పామ్ గనమాముల జీవిత సాఫల్య పురస్కారాలు

రవీంద్రభారతి, డిసెంబర్ 25:రావు పామ్ గనమాముల ఫౌండేషన్ , నేషనల్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ కో–ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని ఓ క్షత్రీయ హోటల్‌లో రావు పామ్‌గనమాముల జీవిత సాఫల్య పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ప్రముఖ భూగోళ శాస్త్రవేత్త విజయ్‌కుమార్ చాగంటి, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త బ్రహ్మశ్రీ మల్ల ప్రగడ శ్రీమన్నారాయణమూర్తిలకు రావు పామ్‌గనమాముల జీవిత సాఫల్య పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో పద్మభూషణ్ అవార్డు గ్రహిత డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి, సాహితీవేత్త వోలేటి పార్వతీశం, డాక్టర్ అక్కిరాజు సుందరరామకృష్ణ, రాధాకృష్ణ, మాశర్మ, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్ జయంతి వేడుకలు

అబిడ్స్, డిసెంబర్ 25:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత డిప్యూటీ స్పీకర్ టీఎన్ సదాలక్ష్మి జయంతిని మాదిగ బంధు మిత్ర సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లోహియా ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి, అనిల్‌కుమార్, సదానంద్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలి

తాండూరు రూరల్, డిసెంబర్ 25: ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, మాతృమూర్తి ప్రమోదిని అన్నారు. బుధవారం తాండూరు మండలం, సిరిగిరిపేట గ్రామంలో నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకర్గ మహిళా నాయకురాలు శకుంతలా దేశ్‌పాండే, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు, శేఖర్, పాండురంగారెడ్డి, అనంతయ్యగౌడ్, వెంకటేశం ఉన్నారు.

ప్రధాని పదవికే వన్నె తెచ్చిన వాజపేయి

పూడూరు,డిసెంబర్ 25: దేశానికి సరికొత్త దశ, దిశ అందించి ప్రధాన మంత్రి పదవికే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి దివంగత అటల్ బిహారి వాజపేయి అని బీజేపీ రాష్ట్ర కమిటీ నాయకుడు పూడూరు మల్లేశం, పార్టీ మండల అధ్యక్షుడు రాఘవేందర్ పేర్కొన్నారు. బుధవారం పూడూరు మండల కేంద్రంలో వాజపేయి శత జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం దేశాభివృద్ధికి వాజపేయి చేసిన చేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాండు, సుభాన్, హరిదాస్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

తాండూరు రూరల్, డిసెంబర్ 25: అనుమానాస్పదస్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కరణ్‌కోట పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై విఠల్‌రెడ్డి కథనం ప్రకారం.. తాండూరు మండలం, మిట్టబాసుపల్లి గ్రామంలోని కరణ్‌కోట సిద్ధప్ప (50) మృతి చెంది కనిపించాడు. నాలుగు రోజుల క్రితం పొలానికి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. పొలం వద్ద ఓ చెట్టు కింద శవమయ్యాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

బషీరాబాద్, డిసెంబర్ 25 : దామర్‌చేడ్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి. శంకర్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం రావడంతో పేకాట స్థావరంపై దాడి చేసి వారి వద్ద ఉన్న రూ. 2,100 స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు.

PUBLIC NOTICE

THAT the Public in general is hereby informed that my Client M/s. DHATHRISREE TOWNSHIPS [Registered Partnership Firm No. 4032/2019] with its Office at: H.No. 2-3-581, Road No. 1, Shiva Residency, Sai Nagar Colony, Saroornagar, Ranga Reddy District-500 068, TG, represented by its Partner Smt. PONUGUPATI MADHU HARISHA, W/o. Sri P.Srikanth Varma, Aged about 41 Years, Occ: Business, R/o. Plot No. 42, Road No. 4, Akilandeswari Nagar, Vanasthalipuram, Ranga Reddy District-500 070, TG. & another had entered into an Agreement of Sale Dated 20-07-2024 with M/s. SRI VASAVI DEVELOPERS [Registered Partnership Firm No. 1244/2018] with its Office at: H.No. 11-14-261/18 A & B, Flat No. 403, Padmavathi Plaza, Chitra Layout, L.B.Nagar, Ranga Reddy District-74 denoted by its Partner SRI THOTA RAMBABU, S/o. T.Chandraiah pertaining to all the compact block of 87 Residential Plots of various dimensions & areas totally admeasuring 18,990.16 Sq.Yards in SRI VASAVI DIAMOND PHARMA CITY, situated at Survey No. 332/P, Kurmidda Village & Gram Panchayat, Yacharam Mandal Ranga Reddy District, TG, bounded on North by Neighbors Land, South by Neighbors Land, East by Neighbors Land & 40 Feet wide Road & West by Neighbors land by paying sizeable token & earnest money towards part of the mutually agreed total sale consideration thereunder.

That my Client's above-mentioned Vendor had delivered the possession of supra Property in favour of my Client, whereby, my Client noticed certain encumbrances therein & demanded Vendor to rectify the same. That my Client's Vendor since not adhered to resolve pre-existing encumbrances over the above-mentioned Property, my Client had filed Suit with O.S.No. 785 of 2024 for Money Recovery & Damages along with an interim petition by seeking attachment of above-mentioned Property thereby the same is pending on the file of the Hon'ble II Additional District Judge, Ranga Reddy District at L.B.Nagar. That my Client is also about to initiate other relevant Civil & Criminal Cases against its above-mentioned Vendor & others. That the above-mentioned Property is subjected to an Agreement of Sale Dated 20-07-2024 & the same is subsisting in favour of my Client and the supra-mentioned Suit. That my Client's Vendor is bidding to alienate/encumber with the above-mentioned Property in favour of third-parties & the same if done, it shall not be binding on my Client and the potential purchasers of above-mentioned Property shall be also held liable for the costs & consequences arising from legal proceedings to be initiated by my Client while holding their proposed conveyance or any other deeds for cancellation as per law. Any future transactions with above-mentioned Property made by my Client's Vendor with third-parties or vice-versa shall not be binding on my Client thereby the Public at large are hereby informed by this Notice to avoid any transactions pertaining to above-mentioned Property with my Client's Vendor and hence, the present Public Notice.

Sd/- N.HARADATTA, Advocate
(Mobile No. 9014534684)
Date: 26-12-2024

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

పట్టా పాస్‌బుక్ పోయినది

★ పేరు: D.శ్రీహరి, S/o. వెంకటయ్య, Age: 25 yrs., H.No. 2-5, మంచన్‌పల్లి గ్రామం, పూడూరు మండలం, Vikarabad జిల్లా, TS, సర్వే నెం. 196/AA/2, ఎ. 2-05 గుంటలు. పట్టా పాస్‌బుక్ నెం. T07150291463, ఖాతా నెం. 60657 గల ఒరిజినల్ ఆర్టీసీ బస్‌లో ప్రయాణిస్తుండగా పడిపోయినవి. దొరికినవారు సం||: 9010192466.
NT-Vamsi

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్లు ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన సినిమా ఫస్ట్ రీల్ ఆవిష్కరణ

మన సినిమా ఫస్ట్ రీల్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ

చిక్కడపల్లి, డిసెంబర్25: హైదరాబాద్ బుక్ ఫెయిర్ బోయి విజయభారతి వేదికపై రచయిత రెంటాల జయదేవ రాసిన పాతికేళ్ల సినీ పరిశోధన 'మన సినిమా ఫస్ట్ రీల్' పై పరిచయ గోష్ఠిగా నిర్వహించారు. ఎమోస్కో పబ్లిషర్ అధినేత విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు, రచయిత త్రివిక్రమ్ శ్రీనివాస్ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగు సినిమా మొదటి రోజుల గురించి రాసిన పరిశోధనాత్మ పుస్తకం ఇది అన్నారు. తెలంగాణ భాషా– సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ రచయిత రెంటాల ఈ పుస్తకాన్ని అథారిటివ్‌గా, అథెంటిక్, అక్యూరేట్ గా రాశారని అన్నారు. సమావేశంలో ఐఆర్ఎస్ అధికారి కృష్ణ కౌండిన్య, చంద్రశేఖర్‌రెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర రావు, .దశరథ్, కృష్ణారెడ్డి, సాంబశివరావు, బుక్ ఫెయిర్ అధ్యక్ష, కార్యదర్శులు యాకూబ్, ఆర్.వాసు, ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి సూరిబాబు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సావిత్రిబాయిపూలే జయంతి వేడుకల చైర్మన్ పరమేశ్వరి, తదితరులు

3న సావిత్రి బాయి పూలే జయంతి

ఉత్సవ కమిటీ చైర్మన్ పరమేశ్వరి

రవీంద్రభారతి, డిసెంబర్ 25 : సామాజిక ఉద్యమకారుని సావిత్రిబాయిపూలే జయంతిని జనవరి 3న రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు సావిత్రిబాయిపూలే ఉత్సవ కమిటీ చైర్మన్ పరమేశ్వరి వెల్లడించారు. ఈమేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఉత్సవ కమిటీ పోస్టర్‌ను హైకోర్టు అడ్వకేట్ నాగుల శ్రీనివాస్ యాదవ్, ఎస్‌బీఎఫ్ చైర్మన్ మీనుగ గోపి బోయ, మాదారం మంజుల, గగనం వెంకస్వామి, సరస్వతి, అలివేలుతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం పరమేశ్వరి మాట్లాడుతూ.. సావిత్రిబాయిపూలేకు భారతరత్న ఇవ్వాలని, జయంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. సామాజిక ఉద్యమ మహిళా ప్రతినిధులకు ఎమ్మెల్సీ ఇవ్వాలన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు సీఎం ముఖ్య అతిథిగా వచ్చేయాలని ఆమె కోరారు. పాఠశాల్లోని బాలికలకు ఆర్గానిక్ న్యాప్కిన్లను ఉచితంగా అందజేయాలని, రాష్ట్రంలో పర్యావరణ నియంత్రణకు ఆర్గానిక్ బ్యాగ